పంప్ హౌస్ సందర్శించిన కలెక్టర్

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

అశ్వాపురం, జూన్ 28: మండలంలోని బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్‌ను శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఆయనను తుమ్మల చెరువు ఆయకట్టు రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ ప్రాజెక్టు భూనిర్వాసిత రైతుల వద్ద మిగిలిన భూముల్లోనైనా రెండు పంటలు పండేలా తుమ్మల చెరువు ఆయకట్టుకు గోదావరి జలాలను స్థిరీకరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. వీరిలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీపీ ముత్తినేని సుజాత, రైతులు కొల్లు ఉప్పలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సంపత్ రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం: డీపీవో

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో చంద్రమౌళి

పాల్వంచ రూరల్, జూన్ 28 : ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవని, ప్రజలు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని డీపీవో చంద్రమౌళి సూచించారు. మండలంలోని జగన్నాధపురంలో శుక్రవారం 'నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్'పై అవగాహన కల్పించారు. ఎంపీవో నారాయణ, ఎంపీటీసీ ఉష, సాయిరాం, రాంబాబు, మౌనిక పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

గుండాల/కరకగూడెం జూన్ 28: గుండాల మండలంలోని దామరతోగు, చిన్న వెంకటాపురం, సాయనపల్లి, గణాపురం గ్రామాల్లో; కరకగూడెం మండలంలోని ఎర్ర చెరువు వద్ద శుక్రవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు ప్రత్యక్షమయ్యాయి. 'మావోయిస్టుల హింసాకాండ' పేరుతో ఉన్న ఈ పోస్టర్లలో.. మావోయిస్టులు సాగించిన హింసాత్మక ఘటనలు, వాటి బాధితుల వివరాలు ఉన్నాయి.

కొత్త చట్టాలపై అవగాహన అవసరం: డీఎస్పీ

కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూన్ 28 : ప్రతి పౌరుడికి కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాలపై అవగాహన ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. జూలై 1వ తేదీ నుంచి అమలులోకి రానున్న భారతీయ న్యాయ సంహితపై కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంజీ రోడ్డులో వాహనదారులు, పాదచారులకు అవగాహన కల్పించారు. నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలు, లైసెన్సు, వాహన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్సులు లేకుండా డ్రైవింగ్ చేసేవారిపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నరో వివరించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, ఎస్సై భట్టా పురుషోత్తం, త్రీటౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

భద్రాచలం, జూన్ 28: మైనర్లకు బండ్లు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ సంజీవరావు మైనర్ల తల్లిదండ్రులను హెచ్చరించారు. శుక్రవారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను నడుపుతున్న మైనర్లను గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, మైనర్ల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మైనర్లకు డ్రైవింగ్‌పై నియంత్రణ ఉండదని, దీంతో వారు ఎదుట వ్యక్తిని ప్రమాదానికి గురి చేసే అవకాశం ఉందన్నారు. ప్రమాదంలో పిల్లవాడికి ఏదైన జరిగ రానిది జరిగితే మీరే నష్టపోతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మణుగూరు టౌన్, జూన్ 28: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ కోరారు. మణుగూరులోని పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో శుక్రవారం సమావేశమయ్యారు. మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. ఈ సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు.

ముంపు గ్రామాల పరిశీలన

మణుగూరు పట్టణంలోని చినరావిగూడెం, కమలాపురంతో గోదావరి పరీవాహక ముంపు గ్రామాలను సీఐ సతీష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. వరదలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పట్టణ సమీపానికి రావాలని, పోలీసులకు సహకారం అందించాలని ప్రజలను కోరారు.

దోమతెరలు, సోలార్ లైట్లు అందజేత

పర్ణశాల, జూన్ 28: మండలంలోని ముల్కనపల్లి ఆదివాసీ గ్రామంలో దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో దోమ తెరలను, సోలార్ లైట్లను, యువతకు వాలీబాల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ మాట్లాడతూ... మలేరియా, డెంగీ లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమతెరలు వాడాలన్నారు. ఎలాంటి అత్యవసర సమయాల్లోనైనా వైద్య సదుపాయాలు కావాల్సినప్పుడు తమను సంప్రదించాలని కోరారు. ఎస్సైలు కేశవ్, గణేశ్, కానిస్టేబుళ్లు శంకర్, పృథ్వీ, శివ, నరేంద్ర, నెహ్రూ పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ క్లెయిమ్‌లను పూర్తి చేయాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 28 : ఉద్యోగ విరమణ పొందిన వారి సీఎంపీఎఫ్ క్లెయిమ్‌లను సీ కేర్ పోర్టల్ ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని, కాంట్రాక్టు కార్మికుల హెల్త్‌చెకప్‌కు ప్రణాళిక రూపొందించాలని జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి శుక్రవారం అన్ని ఏరియాల పర్సనల్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. డీజీఎం పర్సనల్ విలాస్ శ్రీనివాస్ పొద్దర్, వెంకటేశ్వరరావు, అజయ్‌కుమార్, వైవీఎల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు అనీల్, ప్రవీణ్, కే.శివ కుమార్, జీకే కిరణ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బొగ్గు వేలం నిలిపి వేయాలి

భద్రాచలం, జూన్ 28: బొగ్గు వేలం పాటను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో శుక్రవారం ప్లెకార్డులు చేతబూని నిరసన చేపట్టారు. సీపీఎం నాయకులు గడ్డం స్వామి, ఎంబీ నరసారెడ్డి మాట్లాడుతూ బొగ్గు బావులను వేలం పాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థద్వారా ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్

అన్నపురెడ్డిపల్లి: రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో, ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న ఎంపీవో చిరంజీవి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 29: సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. వైద్య సేవల వివరాలను వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నుంచి తెలుసుకున్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించి, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల నివారణపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు జరిగేలా కృషి చేయాలన్నారు.

సికిల్ సెల్ అనీమియాపై అవగాహన

అన్నపురెడ్డిపల్లి, జూన్ 28: సికిల్ సెల్ అనీమియా(రక్తహీనత)పై శుక్రవారం అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు గ్రామ సభలు జరిగాయి. ఈ వ్యాధి నిర్మూలనపై ఎంపీడీవో మహాలక్ష్మి అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లక్షణాలు ఉన్నట్లయితే పరీక్షలు చేయించుకోవాలన్నారు.

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, జూన్ 28: సికిల్ సెల్ అనీమియా (రక్తహీనత)పై శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను మండల ప్రత్యేకాధికారి/పశు సంవర్ధక శాఖ ఏడీఏ వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ..ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ముఖ్యంగా బయటి తిండికి దూరంగా ఉం డడం మంచిదని చెప్పారు. 30ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటే బీపీ, షుగర్ వంటివి ఉన్నదీ లేనిదీ తెలుస్తుందని వైద్య సిబ్బంది చెప్పారు. పంచాయతీ ఈవో గజవెల్లి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్..

ఇల్లెందు రూరల్, జూన్ 28: సికెల్ సెల్ అనీమియాపై శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీవో చిరంజీవి, రొంపేడు పీహెచ్‌సీ డాక్టర్ కవిత అవగాహన కల్పించారు. ఈ వ్యాధి తీవ్రతను వివరించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కరకగూడెం, జూన్ 28: పల్లె ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధు కోరారు. ఆయన శుక్రవారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున ఇంటి పరిసరాల్లో మరుగు నీరు, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే స్థానిక ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. ఇండ్లల్లోని నిల్వ నీటిని వైద్య సిబ్బందితో కలిసి తొలగించారు.

వర్టికల్ స్టెరిలైజర్‌తో నష్టం రావొద్దు | నష్టం రాదు

మంత్రి తుమ్మల

దమ్మపేట, జూన్ 28: అప్పారావుపేట ఫ్యాక్టరీ విస్తరణలో వినియోగించిన వర్టికల్ స్టెరిలైజర్‌తో రైతులకు ఎలాంటి నష్టం రావొద్దని ఆయిల్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, హార్టీకల్చర్ డైరెక్టర్, ఆయిల్‌ఫెడ్ ఎండీ యాసిన్ బాషాతో కలిసి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని శుక్రవారం సందర్శించారు. వర్టికల్ స్టెరిలైజన్ వినియోగంతో పామాయిల్ పండ్ల గెలల నుంచి ఆయిల్ రికవరీ రేట్(ఓఈఆర్) తగ్గుతుందని, ఇలా వచ్చిన ఆయిల్‌లో ఫ్రీ ఫ్యాట్ యాసిడ్(ఎఫ్ఎఫ్ఏ) ఐదు శాతానికన్నా ఎక్కువ ఉంటుందని రైతుల్లో అభిప్రాయం ఉందని మంత్రితో తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ బాధ్యులు చెప్పారు. మంత్రి స్పందిస్తూ.. వర్టికల్ స్టెరిలైజర్‌తో రైతులకు నష్టం రాకుండా చూడాలని అధికారులతో చెప్పారు. ఆయిల్‌ఫెడ్ జీఎం, పీ అండ్ పీ మేనేజర్లు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కళ్యాణ్, రెండు జిల్లాల హార్టీకల్చర్ అధికారులు రమణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

జనరల్ మేనేజర్ సుధాకర్

దమ్మపేట, జూన్ 28: అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ విస్తరణలో వినియోగించిన వర్టికల్ స్టెరిలైజర్‌తో రైతులకు ఎలాంటి నష్టం రాదని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో పీ అండ్ పీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అప్పారావుపేట, అశ్వారావుపేట ఫ్యాక్టరీల మేనేజర్లు కళ్యాణ్, నాగబాబు, వర్టికల్ స్టెరిలైజర్ అమర్చిన కాంట్రాక్ట్ కంపెనీ ప్రీయూనిక్ ప్రతినిధి సత్యనారయణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హారిజంటల్ స్టెరిలైజర్‌లో పామాయిల్ పండ్ల గెలలను ఉడికించడానికి 150 డిగ్రీల ఆవిరి రూపంలో వేడిని అందించిన తీరులోనే వర్టికల్ స్టెరిలైజర్‌లోనూ అందిస్తామని అన్నారు. దీని వలన ఎటువంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు. వర్టికల్ స్టెరిలైజర్‌ను ఆంధ్రాలోని గోద్రెజ్, నవభారత్ కంపెనీలు వినియోగిస్తున్నట్లు చెప్పారు. వర్టికల్ స్టెరిలైజర్ వినియోగంతో స్థలం, హారిజంటల్ స్టెరిలైజర్ల నిర్వహణ ఖర్చులను ఆదా చేసుకోవచ్చని చెప్పారు. దీనిపై అపోహలు వద్దని కోరారు.

రైతు కుటుంబానికి రూ.5లక్షలు

చండ్రుగొండ, జూన్ 28: కొన్నాళ్ల క్రితం విద్యుదాఘాతంతో మృతిచెందిన రావికంపాడు గ్రామస్తుడు కుక్కల శ్రీనివాస్ కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఎండీ యాసిన్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో ఏతః నర్సింహారావు, సబ్ ఇంజినీర్ కబీర్ పాల్గొన్నారు.

వేతనం చెల్లింపునకు వినతి

మణుగూరు టౌన్, జూన్ 28: సింగరేణి మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ కన్వేయన్స్ వాహన డ్రైవర్లకు వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం జీఎం దుర్గం రాంచందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కృష్ణంరాజు, గట్టయ్య, షాబుద్దీన్, మేకల ఈశ్వర్, సురేందర్, ఇమాముద్దీన్, వెంకటరత్నం, నవీన్, నాజర్‌పాషా, మంగీలాల్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ

చర్ల, జూన్ 28: చర్ల శాఖా గ్రంథాలయానికి చర్ల సీఐ రాజువర్మ శుక్రవారం ఇన్వర్టర్ వితరణ చేశారు. గ్రంథాలయంలో తరచూ విద్యుత్ పోతుండడంతో పాఠకులు తీవ్ర ఇబందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సీఐరాజువర్మ ఇన్వర్టర్ అందజేశారు. సీఐను గ్రంథపాలకుడు చుక్క భోట్ల వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి పాఠకులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

కొత్తగూడెం అర్బన్, జూన్ 28: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి జాబ్‌మేళాలు అంటూ నిరుద్యోగులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బీఎస్పీ యువజన విభాగం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సాయి, గుడివాడ రాజేందర్, వంగా రవిశంకర్, రోహిత్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 28 : సింగరేణిలో పనిచేస్తున్న 32వేల మంది కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీ బలరామ్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి 22 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం, రాసూరి శంకర్, గూడెల్లి యాకయ్య, బాసబోయిన రవి పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో చోరీ

చోరులు బయటకు తెచ్చిన పత్రాలు, బ్యాటరీలు

బూర్గంపాడు, జూన్ 28: బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఎనిమిది ఇన్వర్టర్ బ్యాటరీలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు యత్నించారు. స్థానికులు గమనించి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఇంతలో ఆ చోరులు దొంగిలించిన బ్యాటరీలు, పత్రాలను కార్యాలయం వద్దనే వదిలేసి పారిపోయారు. ఈ ఘటనపై తహసీల్దార్ ముజాహిద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ఇల్లెందు, జూన్ 28: స్థానిక మున్సిపల్ కార్మికుల సమ్మె రెండో రోజైన శుక్రవారం కొనసాగింది. మున్సిపల్ కమిషనర్‌తో నాయకులు షేక్ యాకూబ్ షావలి, టి.కృష్ణ, నాయిని కృష్ణ, భారతి, భూలక్ష్మి, ఉమా, చుక్క రాంచందర్ జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో వారు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం జోక్యం చేసుకోవాలని కోరారు. వీరన్న, గురునాథం, మహేష్, కుమార్, సంధ్య, ఎల్లబాయ్, వరలక్ష్మి, భాగ్యమ్మ, రాజమ్మ, వెంకటమ్మ, పుష్ప, వేణు, సాంబరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జీవనభృతి కల్పించాలి

జూలూరుపాడు, జూన్ 28 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు నెలకు రూ.12 వేల జీవనభృతి ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ స్వాతి బిందుకు ఆమె కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రమాద బీమా వర్తింపజేసి ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కంగాల వెంకటమ్మ, బానోత్ ధర్మా, గోపాలరావు, కృష్ణయ్య, కృష్ణారావు, బాబు, రాజమ్మ పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు

బూర్గంపాడు, జూన్ 28: మండలంలోని చింతలకుంట, లక్ష్మీగుంపు గిరిజన గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను మోరంపల్లి బంజర పీహెచ్‌సీ డాక్టర్ లక్ష్మీసాహితి నిర్వహించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మొత్తం 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. జ్వరంతో బాధపడుతున్న ఐదుగురికి రక్త పరీక్షలు చేశారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. వైద్య సిబ్బంది రవి, భవాని, జీవన, వెంకట్రావ్, సుందరవేణి, పద్మ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

చండ్రుగొండ, జూన్ 28: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంటలను తహసీల్దార్ సంధ్యారాణి శుక్రవారం పరిశీలించారు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూన్ 28: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ. 5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపజేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడ మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ రూరల్, జూన్ 28 : మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు ఒక్కొక్కరు, కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్‌కు ఇద్దరు, సైన్స్ బోధించుటకు ఒకరు మొత్తం ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులు జూలై 1వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ప్రిన్సిపాల్ చిన్నప్పయ్యను 9908222961 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ఇల్లెందు రూరల్, జూన్ 28: అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఇల్లెందులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పీజీ కోర్సులో 55 శాతం; ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. నెట్, స్లెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. జూలై 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. రాజనీతి శాస్త్రం-1, కంప్యూటర్ సైన్స్-1 పోస్టులు ఉన్నాయని తెలిపారు. మిగతా సమాచారానికి కళాశాలలో సంప్రదించవచ్చని సూచించారు.

సింగరేణిలో ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టులు 60 నుంచి వందకు పెంపు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 28 : సింగరేణి సంస్థలో మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ(కేటగిరి-5) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఉన్న 60 పోస్టులను 100కు పెంచామని జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టులను కలిసి వందకు పెంచామని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి 21 తేదీల్లో డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టు నిర్వహించామని, ఈ టెస్టులో ఉత్తీర్ణులైన మొత్తం 828 మంది అభ్యర్థులకు ఈ నెల 30 వ తేదీన స్థానిక మహిళా డిగ్రీ కాలేజీలో రాత పరీక్ష ఉంటుందన్నారు.

టేకులపల్లి సంతకు రూ.8.31 లక్షల వేలం

టేకులపల్లి, జూన్ 28: టేకులపల్లి, గోలియాతండా పంచాయతీలు సంయుక్తంగా ప్రతి శనివారం టేకులపల్లిలో నిర్వహిస్తున్న సంతను 40 వారాలపాటు సొంతం చేసుకునేందుకు ఎంపీవో గణేష్ గాంధీ శుక్రవారం వేలం పాట నిర్వహించారు. మండలంలోని మూడ్ తండాకు చెందిన మూడ్ వాసు రూ.8.31 లక్షలకు సొంతం చేసుకున్నారు. టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఈ వేలం పాటలో ఐదుగురు మాత్రమే రూ.50వేల డిపాజిట్ చెల్లించి పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు జాలది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో నాటకపోటీలు ప్రారంభం

పాల్వంచ, జూన్ 28: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రాచీన కళల ద్వారా కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని వక్తలు అన్నారు. పాకాలపాటి రోషయ్య సాంస్కృతిక కళాపీఠం, పట్టణ పాల్వంచ పురప్రముఖుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలో జాతీయస్థాయి నాటకోత్సవాలు ప్రారంభమయ్యాయి. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పాకాలపాటి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీపాద సత్యనారాయణ, పాతూరి రాంమోహన్‌రెడ్డి, మోహన్, కాల్వ విజ య్, రాంబాబు, మూడ్ లక్ష్మణ్, కృష్ణ, ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

పాల్వంచ, జూన్ 28 : పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెంలో ఉన్న ఓ ఇంట్లో గుట్కా ప్యాకెట్లను శుక్రవారం పాల్వంచ పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గట్టాయిగూడెంలో కిరాణా వ్యాపారం చేసే వంశీ దాదాపు లక్షన్నర రూపాయల గుట్కా ప్యాకెట్లను తన ఇంట్లో ఉంచి రిటైల్ వ్యాపారులకు అక్రమంగా అమ్ముతున్నాడు. విషయం తెలుసుక